# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
జూలై 2, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 4 | వెల 4/-









## అభివృద్ధిని విస్మరించిన సీఎం కేసీఆర్: షర్మిల

పెన్‌పహాడ్: సీఎం కేసీఆర్‌కు ఓటు వేస్తే అభివృద్ధి చేయడం మరిచి ధరలు పెంచారని, ప్రజలను ఆదుకోరు కానీ పన్నులు, ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు మాత్రం భారీగా వసూలు చేస్తున్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండల పరిధిలోని అనంతారం క్రాస్‌రోడ్, పెన్‌పహాడ్, మాచారం, దూపహాడ్, లింగాల క్రాస్‌రోడ్ మీదుగా ప్రజాప్రస్థానం పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఎండనక, వాననక పాదయాత్ర చేస్తున్నది వైఎస్సార్ పాలన కోసమే. కేవలం వైఎస్సార్‌ను ప్రేమించిన ప్రజలు ఆగం అవుతున్నారని పార్టీ పెట్టా. వైఎస్సార్ ప్రతి పథకాన్ని అమలు చేస్తా'అని హామీ ఇచ్చారు. దూపహాడ్ గ్రామంలో షర్మిల పాదయాత్రకు మద్దతు తెలుపుతూ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్ గొంగడి, గొర్రెపిల్లను బహూకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్టా రాంరెడ్డి, కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వేణు, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడు నీలం రమేశ్ పాల్గొన్నారు.

## ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం బల పరీక్షకు ముహూర్తం ఖరారు



ముంబై: అనేక ట్విస్ట్‌ల మధ్య రెబెల్ ఎమ్మెల్యే ఏక్‌నాథ్ షిండే సారథ్యంలో ఏర్పాటైన కొత్త ప్రభుత్వం బల పరీక్షకు ముహూర్తం ఖరారైంది. బీజేపీ- శివసేన రెబెల్ వర్గం కలిసి అసెంబ్లీలో సోమవారమే(జూలై4) ఫ్లోర్ టెస్ట్‌ను ఎదుర్కోనుంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే శాసన సభలో తన మెజారిటీని నిరూపించుకోనున్నారు.

### మెజార్టీ లాంఛనమే

శివసేనకు చెందిన 49 మంది ఎమ్మెల్యేల మద్దతు షిండేకు ఉంది. అంతేగాక బీజేపీకి 106 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీజేపీ మద్దతుతో పాటు స్వతంత్ర అ?భ్యర్థులు కూడా ఏక్‌నాథ్ వైపే ఉండటంతో శాసన సభలో షిండే మెజార్టీ నిరూపణ లాంఛనంగా మారనుంది. సభలో బల నిరూపణ పూర్తయిన తరువాత షిండే తన కేబినెట్ పూర్తి స్థాయిలో విస్తరించనున్నారు. రెబల్ ఎమ్మెల్యేలకు దాదాపుగా మంత్రులుగా అవకాశం దక్కే ఛాన్స్ ఉంది. అయితే, డిప్యూటీ సీఎంగా ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేయటంతో.. బీజేపీ నుంచి కూడా కొందరికి మంత్రి పదవులు దక్కుతాయా అనేది తేలాల్సి ఉంది.

# నేషనల్ ఎజెండా.. తెలంగాణపై జెండా



హైదరాబాద్: దేశవ్యాప్తంగా అధికారాన్ని విస్తరించడం, ఇప్పటికే ఉన్నచోట నిలుపుకోవడమే లక్ష్యంగా బీజేపీ జాతీయ కార్యవర్గ భేటీ కార్యాచరణను సిద్ధం చేయనుంది. అవసరమైన ప్రణాళికలు, వ్యూహాలపై విస్తృతంగా చర్చించి ఖరారు చేయనుంది. దీనితోపాటు ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా రాబోయే కొన్ని నెలల్లో చేపట్టాల్సిన కార్యాచరణపైనా నిర్ణయం తీసుకోనుంది. వచ్చే ఏడాది, ఏడాదిన్నరలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనుండటం, తెలంగాణలో సీఎం కేసీఆర్ కూడా ముందస్తుకు వెళ్లవచ్చనే అంచనాల నేపథ్యంలో.. వ్యూహాల అమలును వేగిరం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలనూ ఖరారు చేయనున్నట్టు తెలిసింది.

### తెలంగాణపై ప్రత్యేక ఫోకస్

బీజేపీ జాతీయ కార్యవర్గ భేటీలో తెలంగాణపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్టు ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొన్నదని బీజేపీ జాతీయ నాయకత్వం భావిస్తోంది. కేసీఆర్ ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేలా పకడ్బందీ వ్యూహాన్ని, కార్యాచరణ ప్రణాళికను కార్యవర్గ భేటీలో రూపొందించనున్నారు. ఇందుకోసమే రాష్ట్రంలో క్షేత్రస్థాయి పరిస్థితులు, పార్టీ బలాబలాలు, లోటుపాట్లు, టీఆర్ఎస్ సర్కార్‌పై వ్యతిరేకత, ఏయే అంశాలు ఎక్కువ ప్రభావం చూపిస్తున్నాయి, పార్టీ అధికారంలోకి రావడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న దానిపై బీజేపీ అధ్యయనం చేపట్టింది. 119 నియోజకవర్గాలకు కేంద్ర మంత్రులు, ఇతర రాష్ట్రాల సీఎంలు, ఎంపీలు, ముఖ్య నేతలను నియోజకవర్గాలకు పంపి పరిశీలన చేయించింది. రెండు, మూడు రోజుల పరిశీలన తర్వాత ఆయా నేతలంతా శనివారం హైదరాబాద్‌కు చేరుకుని కార్యవర్గ భేటీలో పాల్గొంటారు. వారు ఇచ్చే సమాచారం ఆధారంగా తెలంగాణకు సంబంధించిన తీర్మానాలను ఖరారు చేసే అవకాశమున్నట్టు తెలిసింది.

### ఎజెండాపై ప్రధాన కార్యదర్శుల చర్చ

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్నారు. భారీ ర్యాలీగా నోవాటెల్‌కు వచ్చిన ఆయన.. తెలంగాణ చరిత్ర, నిజాం వ్యతిరేక పోరాటం, విమోచన, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు, కళల ఘనతను చాటేలా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. తర్వాత హెచ్ఐసీసీ సమావేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భరత మాత చిత్రపటానికి పూలు వేసి నమస్కరించారు. అనంతరం జేపీ నడ్డా అధ్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శుల సమావేశం జరిగింది. కార్యవర్గ సమావేశాల్లో నిర్వహించాల్సిన చర్చలు, చేయాల్సిన తీర్మానాల ఎజెండాపై చర్చించారు. ఇందులో తరుణ్ చుగ్, దగ్గుబాటి పురందేశ్వరి, బీఎల్ సంతోష్, శివప్రకాశ్‌జీ, మరికొందరు నేతలు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల బీజేపీ శాఖల నుంచి వచ్చిన నివేదికలు, సంస్థాగత సంబంధిత అంశాలను ఇందులో చర్చించినట్టు తెలిసింది. శనివారం ఉదయం 9 గంటలకు పార్టీ జాతీయ పదాధికారులు సమావేశం కానున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు సమర్పించిన ఎజెండా ముసాయిదాపై చర్చిస్తారు. ఏవైనా మార్పులు, చేర్పులు అవసరమైతే సిద్ధం చేసి.. కార్యవర్గ భేటీలో ఆయా అంశాలపై చర్చించేందుకు సిద్ధం చేస్తారు. ప్రధాని మోదీ మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. ఆయన వచ్చాక మధ్యాహ్నం 3 గంటల సమయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా జాతీయ కార్యవర్గ సమావేశాలను ప్రారంభించి ప్రసంగిస్తారు. రాత్రి 9 గంటల వరకు సమావేశాలు కొనసాగుతాయి. తిరిగి ఆదివారం ఉదయం 10 గంటలకు మొదలై.. సాయంత్రం నాలుగు గంటల దాకా జరుగుతాయి. ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ ముగింపు ప్రసంగం చేస్తారు. అయితే సోమవారం కూడా పార్టీ సమావేశాలు కొనసాగుతాయి. అన్ని రాష్ట్రాల సంస్థాగత ప్రధాన కార్యదర్శులు భేటీ అయి.. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చిస్తారు. ఆయా రాష్ట్రాల వారీగా ప్రత్యేక సూచనలు చేస్తారు. సోమవారం సాయంత్రానికి బీజేపీ జాతీయ సమావేశాలు పూర్తిగా ముగుస్తాయి.

## నిర్వాసితులకు బేడీలా?

**'గౌరవెల్లి' బాధితులను గజదొంగల్లా చూస్తారా?**

**ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతోంది**

**2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాల్సిందే**

**ముఖ్యమంత్రి కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ**



హైదరాబాద్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు పోలీసులు బేడీలు వేసిన ఘటనపై టీపీసీసీ చీఫ్, ఎంపీ రేవంత్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్న రైతులకు బేడీలు వేయడం ఏమిటంటూ నిలదీశారు. పరిహారం అడిగిన పాపానికి వారిపై లాఠీచార్జి చేయడమే కాకుండా అత్యంత దౌర్జన్యంగా ప్రవర్తించారని, గజ దొంగల్లా వారిని చూశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు హద్దులు దాటుతున్నాయని మండిపడ్డారు. ఈ ఉదంతంపై సీఎం కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు.

### పరిహారంలో తేడాలు ఎందుకు?

కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన గౌరవల్లి ప్రాజెక్టులో కేసీఆర్ పేర్కొన్న రీ డిజైన్ ఫలితంగా ముంపు గ్రామాల సంఖ్య ఒకటి నుంచి ఎనిమిదికి పెరిగిందని రేవంత్ లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో ఏ మూలకు పోయినా ఎకరం ధర రూ. 20%--%30 లక్షలకు తక్కువ లేదని చెప్పిన సీఎం కేసీఆర్... గౌరవల్లి నిర్వాసితుల భూములకు మాత్రం ఆ ధర ఎందుకు వర్తింపజేయట్లేదని ప్రశ్నించారు. పునరావాసానికి సంబంధించి కొందరికి ఎకరాకు రూ. 2.10 లక్షలు, మరికొందరికి రూ. 6.90 లక్షల పరిహారం అందించినట్లు ప్రభుత్వ అధికారులే చెబుతున్నారని రేవంత్ గుర్తుచేశారు. అది కూడా అన్ని కుటుంబాలకు పరిహారం అందలేదన్నారు. ప్రాజెక్టు పనులు ప్రారంభించి ఎనిమిదేళ్లు కావొస్తున్నా 186 మందికి పరిహారం అందలేదని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో మైనర్లుగా ఉండి. తర్వాత మేజర్లయిన వారిని కుటుంబంగా పరిగణించి ఒక్కొక్కరికీ రూ. 8 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని రేవంత్ డిమాండ్ చేశారు. రైతులపై కేసులను తక్షణమే ఉపసంహరించుకోవడంతోపాటు నిర్వాసితులు కోరుకున్నట్లుగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, డబుల్ బెడ్రూం ఇళ్లు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## హనుమకొండలో బీజేపీ, కాంగ్రెస్ వర్గాల ఘర్షణ

**కర్రలతో పరస్పరం దాడి.. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు**

**సీఐ గన్‌మన్ తలకు గాయం, ఆస్పత్రికి తరలింపు**



హనుమకొండ: కాంగ్రెస్, బీజేపీ పరస్పర దాడులతో హనుమకొండలోని హంటర్ రోడ్డు ప్రాంతం రణరంగంగా మారింది. పోలీసులు లాఠీచార్జ్ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. దాడిలో సీఐ గన్‌మన్ గాయపడ్డారు. బీజేపీ తెలంగాణ సంపర్క్ అభియాన్‌లో భాగంగా అనుబంధ సమావేశాలు జరుగుతున్న ప్రాంతంలో కాంగ్రెస్ నేతలు నిరసనకు దిగడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అగ్నిపథ్‌ను ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు అడ్వకేట్స్ కాలనీ నుంచి బీజేపీ జిల్లా అధ్యక్షురాలి క్యాంపు కార్యాలయం సమీపానికి చేరుకున్నారు. క్యాంపు కార్యాలయం కింద ఉన్న హాల్‌లో అప్పటికే బీజేపీ ఓబీసీ మోర్చా సమావేశం జరుగుతోంది. దీనికి రాజ్యసభ సభ్యుడు ఓంప్రకాశ్ మాథూర్ హాజరయ్యారు. ఉద్రిక్త పరిస్థితుల గురించి తెలుసుకున్న సుబేదారి, కేయూసీ ఇన్‌స్పెక్టర్లు రాఘవేందర్, దయాకర్ పోలీసు బలగాలతో ఘటనాస్థలానికి చేరుకున్నారు. రాజేందర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ జిల్లా అధ్యక్షురాలి క్యాంపు కార్యాలయం వద్దకు చొచ్చుకెళ్లారు. బీజేపీ కార్యకర్తలు సమావేశం నుంచి బయటకు రావడంతో ఇరువర్గాలవారు కర్రలతో దాడి చేసుకుంటున్న సమయంలో మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ కారులో వచ్చి దిగారు. బీజేపీ కార్యకర్తలు ఆమె కారును చుట్టుముట్టి అద్దాలు ధ్వంసం చేశారు. ఇరువర్గాల దాడితో ఈ ప్రాంతం రణరంగంగా మారింది. దాడిలో సుబేదారి ఇన్‌స్పెక్టర్ గన్‌మేన్ అనిల్ తలకు తీవ్ర గాయమైంది. వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు లాఠీచార్జీ చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. కాగా, టీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటై తమ కార్యాలయంపై దాడికి దిగారని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఆరోపించారు. తాము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు మాత్రమే వచ్చామని, బీజేపీ నేతలే కావాలని దాడి చేశారని రాజేందర్‌రెడ్డి ప్రత్యారోపణ చేశారు.

## ప్రధాని మోదీకి మంత్రి కేటీఆర్ లేఖ..



హైదరాబాద్: ఆవో-దేఖో-సీకో అంటూ ప్రధాని నరేంద్రమోదీకి మంత్రి కేటీఆర్ లేఖ రాశారు. "జాతీయ కార్యవర్గ సమావేశాల్లో విద్వేష విభజన ఎజెండా కాకుండా అభివృద్ధి, వికాసం గురించి మాట్లాడండి. పార్టీ డీఎన్ఏలో విద్వేషాన్ని, సంకుచిత్వం నింపుకున్న మీరు ప్రజలకు పనికొచ్చే విషయాలు చర్చిస్తారనుకోవడం అత్యాసే అని తెలుసు." అని లేఖలో పేర్కొన్నారు. "అబద్ధాల పునాదులపై పాలన సాగిస్తున్న మీకు ఆత్మ విమర్శ చేసుకునే ధైర్యం ఉందనుకోవడం లేదు. అభివృద్ధి విషయంలో మీ పార్టీ నూతన ప్రారంభానికి తెలంగాణకు మించిన ప్రదేశం మరొకటి లేదు. తెలంగాణ ప్రాజెక్టులు, పథకాలు, పాలనా విధానాలు అధ్యయనం చేయండి. డబుల్‌ఇంజిన్‌తో ప్రజలకు ట్రబుల్‌గా మారిన మీ రాష్ట్రాల్లో అమలు చేయండి. తెలంగాణ గడ్డ నుంచి నూతన ఆలోచనా విధానానికి నాంది పలకండి." అంటూ లేఖలో కేటీఆర్ హితవు పలికారు.



## దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి యాప్రాల్‌లో పర్యటించిన ఎమ్మెల్యే మైనంపల్లి

వార్త మిర్రర్, మల్కాజ్గిరి : నియోజకవర్గ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. శుక్రవారం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని యప్రాల్ బాను ఎంక్లేవ్ లో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రోడ్డు, డ్రైనేజి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం గోదావరి గార్డెన్స్ ఎంక్లేవ్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యాప్రాల్ పరిధిలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిసి రాజు, ఈఈ లక్ష్మణ్,డీఈ మహేష్, ఏఈ సృజన, జి ఎం సునీల్ కుమార్, మేనేజర్ మల్లికార్జున్, డిసిపి గజానంద్, ఉపేందర్ రెడ్డి, మహత్యవర్ధన్, జి ఎన్ వి సతీష్ కుమార్,గుండా నిరంజన్,చెన్నారెడ్డి,చిత్ర గోకుల్,రాజు, చిందం శ్రీనివాస్,రమేష్, మాహేష్, గోపీనాథ్, పరిమళ, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత రత్నం ఫౌండేషన్ చైర్మన్- ఉదరి మల్లేష్

చౌటుప్పల్,వార్త మిర్రర్ : చౌటుప్పల్ మున్సిపాలిటి పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన బొడ్డు మహేష్ గత కొంత కాలంగా అనారోగ్యంతో కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రత్నం ఫౌండేషన్ తంగడిపల్లి చెందిన ఫౌండేషన్ చైర్మన్ ఉదరి మల్లేష్ ,రత్నం ఫౌండేషన్ ద్వారా అతని వైద్య ఖర్చుల కోసం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ ఉదరి మల్లేష్ మాట్లాడుతూ ముందు ముందుగా, రత్నం ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు సహాయ సహకారాలు ఉంటాయని ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గ్రామస్తులు, సామకుర యాదయ్య, వంగాల గణేష్, అశోక్, ముత్యాలు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు



## తిరుమలేశును సన్మానించిన 108 సిబ్బంది

తిరుమలగిరి. వార్త మిర్రర్ : జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా నూతనంగా నియమితులు అయ్యిన దాసరి తిరుమలేష్ ను శుభాకాంక్షలు తెలియచేసి మెమోంటో అందచేసి సన్మానిస్తున్న జిల్లా 108 ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తొంట భాస్కర్ ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి మున్సిపాలిటీ టిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షులు చెడిపెల్లి రఘుపతి, టిఆర్ఎస్వి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్, టిఆర్ఎస్ మున్సిపాలిటీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరిలో డాక్టర్లకు సన్మానం

తిరుమలగిరి వార్త మిర్రర్ : డాక్టర్స్ డే సందర్భంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో డాక్టర్లను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా వైద్యాధికారి కోటాచ లం , మురళీధర్ , ప్రశాంత్ నాగనంద్ , అనిల్ కుమార్, విజయేందర్ , లను సన్మానించారు వీరితో పాటు అజయ్ సురేష్ వెంకన్న ఉదయ గ్రామీణ వైద్యులు రామచంద్రన్ గౌడ్ గిరి గౌడ్ మహేందర్, రమేష్, నాగరాజు, శ్రీనివాస్, రహమాన్ ,ప్రవీణ్, తదితరులు మనించగా ఈ ఈ కార్యక్రమంలో మురుగన్ డయాగ్నిక్ సెంటర్ మురుగన్ హాస్పిటల్ సహకారంతో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ కార్యదర్శి అయిత శ్రీనివాస్ ట్రెజరర్ డాక్టర్ సురేష్ కుమార్ ఇమ్మడి వెంకటేశ్వర్లు కృష్ణమాచారి నరోత్తం రెడ్డి ఇమ్మడి సోమ నరసయ్య లక్ష్మయ్య కాకి వెంకట రెడ్డి శ్రీనివాస్ పద్మా రెడ్డి సోమేశ్ లక్ష్మణ్ గణేష్ గిరి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# 3 వ తారీకున జరిగే మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు తరలి రావాలి

మోర్తాడ్(జులై 01) వార్తమిర్రర్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా నాయకులతో , మోర్తాడ్ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజస్థాన్ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ రాజేందర్ సింగ్ రాథోడ్ హాజరయ్యారు, వారు మాట్లాడుతూ తెలంగాణలో అధికారమే ధ్యేయంగా బీజేపీ జాతీయ పార్టీ కార్యవర్గ సమావేశాన్ని తెలంగాణలో ఈ నెల 2వ తారీకు నిర్వహించడం జరుగుతుంది, అదేవిదంగా 3 వ తారీకు జరిగే మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లాలని, డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ ఆ రోజుల్లో ఏక్ దేశ్ మే దో ప్రధాని ధో నిశాని నహి చలేగా నహి చలేగా అని నినాదంతో అదే స్పూర్తితో ఈ రోజు భారతీయ జనతా పార్టీ జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో ఏకం చేసింది మరియు రానున్న రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా కాషాయం జెండా ఎగిరేలా ఎగరవేయడం ఖాయమని దానికి ప్రతి కార్యకర్త కంకణం కట్టినట్టు పనిచేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, బాల్కొండ ఇన్చార్జి రుయ్యడి రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ , మోర్తాడ్ మండల అధ్యక్షులు పుప్పాల నరేష్, ఎర్గట్ల మండల



అధ్యక్షులు ఏలేటి నారాయణ రెడ్డి , MPTC ఒడ్డెమ్ ప్రశాంత్, సర్పంచ్ సోమా రాజారెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు జైడి గంగారెడ్డి, సాయన్న, తీగల రమేష్ రెడ్డి, భోగ దేవేందర్, తక్కురి సాగర్, కోరం ప్రకాష్, లక్ష్మి నర్సయ్య, శశి తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 15 ,16 న తిరుమలగిరిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయండి



తిరుమలగిరి. వార్త మిర్రర్ : తిరుమలగిరి : జూలై 15, 16 తేదీలలో తిరుమలగిరి పట్టణ కేంద్రం లోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలు జయప్రదం చేయాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులు ములకలపల్లి రాములు ,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెల్లి సైదులు పిలుపునిచ్చారు. శుక్ర వారం స్థానిక జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో అనేక గ్రామాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న రెవిన్యూ అధికారులు పట్టీ పట్టనట్లు గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేదలు ఇల్లు కట్టుకోవడానికి గుడిసె వేసుకుంటే తొలగిస్తున్న రెవిన్యూ అధికారులు, అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను అక్రమంగా అప్పనంగా ఆక్రమించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆరోపించారు. గత 8సంవత్సరాల కాలంలో పేదలు తమకు ఇంటి స్థలం వస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని ఇంటి స్థలం కాని ఇల్లు కాని ఇచ్చిన పాపాన ప్రభుత్వం పోలేదన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రములో వృద్ధులు, వితంతువులు ,వికలాంగులు, ఒంటరి మహిళలు, వృత్తిదారులు కొత్త పింఛన్లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే పింఛన్లు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు. పేదలు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు . జూలై 15, 16 తేదీలలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని శు భమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలలో ప్రజా సమస్యలను చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేరినట్టు చెప్పారు. ఈ సమావేశాలకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తమ్మినేని వీరభద్రం, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర నాయకులు, 33 జిల్లాల ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారని ఈ సమావేశాల విజయవంతానికి జిల్లా ప్రజానీకం హార్దిక ,ఆర్థిక సహాయ, సహకారాలు అందించి సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం , తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య , జిల్లా కమిటీ సభ్యులు కడెం కుమార్ ,పడమటింటి నగేష్, వనం సోమయ్య, నిర్మల యాకయ్య, పానగంటి శ్రీను, నాగుల గాని సోమయ్య, సీతారాములు పాల్గొన్నారు .

# కేంద్రంపై తప్పుడు ప్రచారం చేస్తున్న టిఆర్ఎస్

### అన్ని రాష్ట్రాలకు సమానంగా నిధుల కేటాయింపు
### కేంద్రమంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి
### బిజెపి నేత కొలన్ శంకర్ రెడ్డి ఇంటికి రాక

బాలాపూర్, వార్త మిర్రర్ : బిజెపి జాతీయ పార్టీ ఆదేశాల మేరకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి, సివిల్ సప్లై మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి మహేశ్వరం నియోజక వర్గము లో పర్యటిస్తూ బిజెపి రాష్ట్ర, నేత సింగల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి స్వగృహమునకు విచ్చేశారు. బాలాపూర్ గ్రామం లో కొలను శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలను సమదృష్టితో చూడడం జరుగుతుందని అన్నారు. అన్ని రాష్ట్రాలకు ఒకే పద్ధతిలో నిధులను కేటాయిస్తూ అభివృద్ధి చేయడం జరుగుతున్నది చెప్పారు.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కుల, మతాల తావులేకుండా భారతదేశాన్ని మనమంతా ఒక్కటే , మనం అందరం అభివృద్ధి కావాలి అనే కోణంలో పనిచేస్తూ జమ్ము కాశ్మీర్ సమస్యను పరిష్కరించారన్నారు. ఆర్టికల్ 370 రద్దు, వందలాది సంవత్సరాల పెండింగ్ ఉన్నటువంటి అయోధ్య రామమందిర నిర్మాణం చేపట్టడం ప్రజలందరికీ ఒకే చట్టం కావాలని ప్రజల అందరి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఒక



యుగపురుషుడు నరేంద్రమోడీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ పై టిఆర్ఎస్ నాయకత్వం తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ కుటుంబ పాలనతో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ చేసిన తప్పులు ఎక్కడ బయటకు వస్తాయోమో నని, భయాందోళనతో బీజేపీపై నిందలు వేస్తున్నారని అన్నారు, దక్షిణాదిలో కర్ణాటక తర్వాత అధికారం చేపట్టే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆమె అన్నారు . అందరు ఉత్సాహంతో కష్టపడి బిజెపి గెలుపుకు కృషి చేయాలని కోరారు . ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మున్సిపల్ నాయకులు కార్యకర్తలు , నిరంజన్ జ్యోతిని ఘనంగా సన్మానించారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేయడం కోసం నేను ఎప్పుడైనా ఇక్కడికి రావడానికి సిద్ధమని ప్రకటించారు .

# సోయా చిక్కుడు సాగులో వివిధ రకాల పరిశీలన మరియు క్షేత్ర సందర్శన

మోర్తాడ్, కమ్మర్పల్లి, వార్త మిర్రర్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామంలో, కమ్మర్పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో వానాకాలం - 2022 సోయా పంటలో సాగు చేపడుతున్న కరిష్మా, విక్రాంత్, కే డి ఎస్ 726, బాసర, మహా గుజరాత్ మొదలగు రకాలను మోర్తాడ్ మరియు కమ్మర్పల్లి మండలాలలో సాగు చేస్తున్నటువంటి పలువురు రైతుల పొలాలను పరిశీలించడం మరియు పంట క్షేత్రాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పనిచేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూర్ మరియు ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ సోయా చిక్కుడు రకాల లక్షణాలను మరియు వాటి పెరుగుదలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మరియు అధికారులు ఆయా రకాలను ఆశిస్తున్నటువంటి చీడపీడలు రైతులు చేపడుతునటువంటి యాజమాన్యం వంటి పలు విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులలో రైతులు చేపడుతున్న నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యం వంటి పలు అంశాలపై రైతుల అవలంబించాల్సిన పద్ధతులను గురించి కూలంకషంగా చర్చించారు. అధిక దిగుబడులు సాధించుటకై చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. నవీన్ కుమార్ కార్యక్రమం



సమన్వయకర్త కృషి విజ్ఞాన కేంద్రం, రుద్రూర్, డాక్టర్ జి ప్రవీణ్ కుమార్, శాస్త్రవేత్త, ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోధనా స్థానం, రుద్రూర్, శ్రీ మల్లయ్య ఏ డి ఏ భీంగల్ మండలం, శ్రీమతి లావణ్య, మండల వ్యవసాయ అధికారిని, మోర్తాడ్ మరియు కమ్మర్పల్లి మండలాలు, రైతులు సాయి రెడ్డి, గంగారెడ్డి, మధు, దేవేందర్, మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదిదారులు పాల్గొన్నారు

# బాల్కొండలో మొక్కలను పరిశీలించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి

బాల్కొండ(జులై 01), వార్త మిర్రర్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలో గల జాతీయ రహదారి వెంబడి గల మొక్కలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారులను,ప్రజాప్రతినిధులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడారు వ్యక్తి కన్నా సమాజం ముఖ్యమని అన్నారు.మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అయన కోరారు.గ్రామ పంచాయతీ పరిధిలో గల గ్రామ కంఠం, ఆభది మరియు ఇతర ప్రభుత్వ భూములు అన్నియు గ్రామ పంచాయతీ కి అప్పగేస్తే భవిష్యత్తు అవసరాలకు వాడుకోవడానికి అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ,ఎంపీడీఓ సంతోష్ కుమార్,సర్పంచ్ భూస సునీత,ఉపసర్పంచ్ షేక్ వాహబ్,పంచాయతీ కార్యదర్శి నల్లగంటి నర్సయ్య,వార్డు సభ్యులు పుప్పాల లావణ్య-విద్యా సాగర్,జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్,అటవీశాఖ బీట్ అధికారి సంగీత,%ూూూా% ఇందిరా తదితరులు పాల్గొన్నారు





# దేవరకొండ నుండి యాదాద్రికి నూతనంగా బస్సు సౌకర్యం కనిపించాలి:-చికిలంమెట్ల అశోక్

చిట్యాల. వార్తా మిర్రర్ : దేవరకొండ నుండి వయా మాల్, నాంపల్లి, చండూర్, మునుగోడు, తాళ్ల వెల్లంల, చిట్యాల మీదుగా యాదాద్రి కి (యాదగిరిగుట్ట) పుణ్యక్షేత్రానికి ఆర్టీసీ బస్సు లు రెండు బస్సుల సౌకర్యం కల్పించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చికిలంమెట్ల అశోక్ ఒక ప్రకటనలో ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని , సంబంధిత అధికారులను ఒక ప్రకటనలో కోరారు. స్వాతంత్రం వచ్చి యేండ్లు గడుస్తున్నా , తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 8 ఏళ్లు గడుస్తున్నా.. టిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించకపోవడం వల్ల ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే దేవరకొండ టు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి రెండు బస్సులు నడిపించాలని అన్నారు.

GHMC | hmda Growing Global | TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
Mob : 9393929595, 9393446188

# తెలంగాణలో కషాయం జెండా ఎగురవేద్దాం: ప్రతిమ భూమిక్



చిట్యాల వార్త మిర్రర్ : భారతీయా జనతా పార్టీ నకిరేకల్ నియోజకవర్గ సంపర్కు అభియాన్ సమావేశంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ 87 వ బూత్ కమిటీ సమావేశం కుక్కల నాగరాజు ఇంట్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కేంద్ర మంత్రి సామాజిక న్యాయ మరియు సాధికారీత శాఖ “”శ్రీ ప్రతిమ భూమిక్ “” హాజరై కార్యకర్తలను ఉద్దేశించి బూత్ కమిటీ అందరూ కలిసి బూతులో పార్టీని మరియు దేశంలో ఉన్న నరేద్రమోడీ గారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి చేర్చి రానున్న కాలంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణాలో అధికారంమే లక్ష్యం గా ప్రతీ కార్యకర్త మరియు నాయకులు పనిచెయ్యాలని అదే విధంగా జూలై 3 తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే పార్టీ బాహిరంగ సభను విజయవంతం చెయ్యాలని కార్యకర్తలకు మరియు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మునిపాలిటీ అధ్యక్షులు కూరెళ్ల శ్రీను, చిట్యాల మునిపాలిటీ ఇంచార్జ్ గోలి ప్రభాకర్,జనరల్ సెక్రటరీ గంజీ గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోళ్ల స్వామి,ఉపాధ్యాక్షులు పాల రవివర్మ, కొండా నరేష్,సీనియర్ నాయకులు జిట్టా క్రిష్ణ, SC మోర్చా అధ్యక్షులు జోగు శేఖర్, ప్రధాన కార్యదర్శి జిట్టా విష్ణు,. BJYM అధ్యక్షులు నీలా నరేష్, మల్లేష్, సైదులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు కుక్కల బాలమణి, జిట్టా మహేశ్వరి, OBC మోర్చా అధ్యక్షులు పున్న ఈశ్వర్ నేత, మైనార్టీ మోర్చా అధ్యక్షులు MD సలీం, గోశిక వెంకన్న,చీకలమెట్ల అశోక్, మాస శ్రీను, మహాలింగం, సుదర్శన్, శ్రవణ్, సతీష్, టిల్లు, జయప్రకాశ్, పిల్లి రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల జాడేది... ?

## ప్రభుత్వ పాఠశాలలకు దూరం అవుతున్న విద్యార్థులు

## పాఠ్యపుస్తకాలకై వేచి చూస్తున్న విద్యార్థులు



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు పంపిణీ లేక బోధనలో ఇబ్బందులకు గురి అవుతున్న విద్యార్థులు.మే నెలలోనే పాఠ్యపుస్తకాలు ముద్రించి తయారుగా ఉంటాయి, కానీ ఈ ఏడాది స్కూళ్లు ప్రారంభమయ్యాయి నెల గడుస్తున్న కూడా పుస్తకాలు అందుబాటులో లేక ఆందోళన కలిగిస్తోంది. అందువల్ల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. మండల వ్యాప్తంగా 49 పాఠశాలలు మూడు వేల ఐదు వందల పైచిలుకు విద్యార్థులు అభ్యసిస్తున్నారు. కానీ ఇప్పటివరకు పాఠ్యపుస్తకాల జాడ లేక ఇబ్బందులకు గురవుతున్నారు. కరోనా కారణంగా రెండేళ్లుగా స్కూళ్లు సక్రమంగా నడవని విషయం తెలిసిందే. ఈసారి సకాలంలో స్కూళ్లు తెరుస్తున్నప్పటికీ విద్యాబోధనకు అవసరమైన పుస్తకాలు ఇంతవరకు ప్రభుత్వ స్కూళ్లకు పంపిణీ చేయకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం మన ఊరు మన బడి కార్యక్రమం చేపట్టింది అయినా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. కానీ ఇప్పటివరకు పుస్తకాల పంపిణీపై తగిన చర్యలు తీసుకోలేదు. ఇప్పటివరకు మండల రిసోర్స్ కేంద్రాలకు పుస్తకాలు చేరుకోలేదు. ఈ ఏడాది ఆంగ్లమాధ్యమం ప్రవేశపెడుతుండడంతో పుస్తకాల ముద్రణలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. పుస్తకాలు పూర్తిస్థాయిలో జిల్లాకు, మండలాలకు చేరుకోవడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. దాదాపు సగం పుస్తకాలు గోదాములకు చేరుకుంటేనే వీటిని స్కూళ్లకు తరలించే అవకాశం ఉంటుందని అధికారులు అంటున్నారు. తక్షణమే యుద్ధప్రాతిపదికన విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి అందించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కొప్పు రాములు మరణం పార్టీకి తీరని లోటు

## సి.పి.ఐ పార్టీ రాష్ట్ర ఇంచార్జీ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : గ్రామానికి చెందిన సి.పి.ఐ సీనియర్ నాయకులు కొప్పు రాములు మరణం చాలా బాధాకరం. సీపీఐ పార్టీ రాష్ట్ర నాయకులు పల్లా వెంకట రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ నారాయణపురం గ్రామ శాఖ కార్యదర్శి గా,గ్రామ ఉప సర్పంచ్ గా,వార్డు సభ్యులు గా,మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. నేతాజి యువజన సమాఖ్య లో చురుకుగా పనిచేసుకుంటూ. పార్టీ కి ఉద్యమాలకు ఆకర్షితులై పార్టీ లో చేరి నమ్మిన సిద్ధాంతం కోసం కడ దాకా కమ్యునిస్టు గానే జీవించారు అని ఆయన చేసిన సేవలను కొనియాడారు, రాములు మన మధ్య లేకపోయినా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అని అన్నారు.కొప్పు రాములు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి.పి.ఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు, ఉజ్జిని రత్నాకర్ రావు,నెల్లికంటి సత్యం,బచ్చనగోని గాలయ్య స్థానిక సర్పంచ్ శ్రీహరి, దేశిడి నరేందర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్,రుద్ర రాములు,చిలివేరు అంజయ్య,పల్లె మల్లారెడ్డి, ఎర్రోళ్ల లింగయ్య, కలకొండ సంజీవ,పొట్ట సత్యం, పార్టీ ,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం అందుకున్న డాక్టర్ కిరణ్

చిట్యాల వార్త మిర్రర్ : చిట్యాల ప్రాథమిక కేంద్రంలో డాక్టర్ గా సేవలందిస్తున్న డాక్టర్ కిరణ్ కరోనా సమయంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ లెజెండ్ వారిచే డాక్టర్స్ డే సందర్భంగా సన్మానం అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పొద్దుటూరు శీను ప్రధాన కార్యదర్శి ఉమా శంకర్ కోశాధికారి ఉమ్మడి వెంకన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు వీళ్ళ ధర్మయ్య వేలు పల్లి రవీందర్ వేలు పల్లి వెంకటేశ్వర్లు బూస శ్రీనివాస్ శీల సత్యనారాయణ జగిని వెంకన్న జయవరపు శివ వనమా ప్రవీణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# కరెంట్ కోతలను నిరసిస్తూ సిపిఎం రైతు ప్రజాసంఘాల ధర్నా

చిట్యాల. వార్త మిర్రర్: అప్రకటిత కరెంటు కోతలను ఎత్తివేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు ఆరెగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ ల ముందు శుక్రవారం నాడు సిపిఎం,రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం ఐన ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగానికి కరెంటు తగినంత ఇవ్వకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరవై నాలుగు గంటలు కరెంటు సరఫరా చేస్తున్నామనే ప్రభుత్వ ప్రకటనలు రైతాంగానికి సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. అనంతరం చిట్యాల సబ్ స్టేషన్ సబ్ ఇంజనీర్ నరేన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అరూరి శీను,రైతు సంఘం మండల అధ్యక్షులు లడే రాములు ,సుర్కంటి బుచ్చి రెడ్డి,చిన్నబోయిన గట్టయ్య,పల్లపు పెంటయ్య,సిపిఎం నాయకులు జిట్ట సరోజ,పామనుగుల్ల జయమ్మ, అరూరి శంభయ్య పేర్వారం రాములు ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బోర్డ్ ఎడ్యుకేషన్ మెంబర్‌గా పోలే ప్రశాంత్



సెంట్రల్ బోర్డ్ ఎడ్యుకేషన్ మెంబర్ గా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పూలె ప్రశాంత్ నియమితులయ్యారు. శనివారం ఢిల్లీలోని ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఆయన నియామక పత్రాన్ని అందుకోనున్నారు. బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ, ఫీజు రీయంబర్స్మెంట్ , ఫీజు నియంత్రణ చట్టం, బీసీ విద్యార్థుల హక్కుల కోసం ఎన్నో సంవత్సరాలుగా ఆయన కృషి చేస్తున్నారు. అలాగే గతంలో ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఏది ఏమైనా ఏది ఏమైనా చిన్నతనంలోనే సెంట్రల్ ఎడ్యుకేషన్ బోర్డ్ మెంబర్ గా నీయమితులు కావడం అభినందనీయం.



# అక్రమ అరెస్టులు సరికాదు..

## ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

సూర్యాపేట వార్త మిర్రర్ : రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని ఎమ్మార్పీఎస్ టీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ పడిదల రవికుమార్ మాదిగ అన్నారు. బీజేపీ పాలనను నిరసిస్తూ, ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సడక్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీసులు ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులను, మాదిగ సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తోందని ఎస్సీ వర్గీకరణ పేరుతో రాజకీయ లబ్ధి పొందుతుందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేపడతామని హామీ ఇచ్చిన బిజెపి ఎందుకు నెరవేర్చుకోవడం లేదో ప్రజలకు తెలపాలనారు. మాదిగల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా బీజేపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల హక్కుల కోసం గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నామని తెలిపారు . ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి తెలపకుంటే త్వరలో ఎమ్మార్పీఎస్ టీ ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకులు పల్లె టిలక్ష్మణ్ మాదిగ జిల్లా నాయకులు కనుక జానయ్య,మేదరి ప్రసాద్ పరశురామ్ పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై పేట మున్సిపల్ అధికారుల సమరం

## పట్టణ వ్యాప్తంగా 600 కేజీల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం

సూర్యాపేట వార్త మిర్రర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణలో భాగంగా మున్సిపల్ అధికారులు సిబ్బంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణపై సమరం సాగించారు. మున్సిపల్ కమిషనర్ బైరెడ్డి సత్యనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆరు బృందాలుగా ఏర్పడిన మున్సిపల్ అధికారులు సిబ్బంది పట్టణంలోని పలు ప్లాస్టిక్స్ దుకాణాలు, హొటల్స్, వ్యాపార సముదాయాలపై దాడులు నిర్వహించి 600కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు,ప్లేట్లు, కవర్లను స్వాధీనం చేసుకున్నారు. లిఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బైరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణను పట్టణంలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా సింగిల్ యూజ్ ప్లాస్టిక్కు వాడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాము సేకరించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ 600ల కిలోలను ప్లాస్టిక్ ఇటుకల తయారీకి ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,డీ.ఇ సత్యారావు, ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



# ఈ నెల 3న జరిగే మోడీ బహిరంగ సభను జయప్రదం చేయండి: మాజీ కేరళ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణదాస్

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ కో ఆర్డినేటర్ గా జాతీయ పార్టీ నియమించిన పి. కె కృష్ణదాస్ నారాయణపురం గ్రామానికి విచేస్తున్న సందర్భంగా మండల అధ్యక్షులు జక్కలి విక్రం యాదవ్ అధ్యక్షతన ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ నుండి ప్రతి బూతు నుండి 30 మందికి పైగా హైదరాబాద్ లో జరిగే బారి బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి సుర పల్లి శివాజీ,శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ఏరాడ్ల శ్రీనివాస్ రెడ్డి, మాడల బిక్షం, భాస్కర్ నర్సింమా, వంగరి రఘు,ఆత్కూరి రాములు మొగుదల వెంకటేష్,నందగిరి జగత్,దాసోజు వెంకట చారి,బిక్షం చారి,ఆత్కూరి యాదగిరి, బద్దం యాదయ్య ,జక్కర్తి రాజు,దిండు భాస్కర్, రాజశేఖర్ రెడ్డి, జక్కర్తి గణేష్, గొల్లురి సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను చంపడం ఎవరి తరం కాదు

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి అజ్ఞానానికి నిదర్శనం: సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



హైదరాబాద్, వార్త మిర్రర్ : కాంగ్రెస్ చచ్చిపోయింది అంటూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కామెంట్ చేయడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని, కాంగ్రెస్ ను చంపడం ఎవరి తరం కాదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక ప్రజాస్వామ్య విలువలతో పాటు సామజిక న్యాయం, సామజిక సంస్కరణలు కోరుకునే పార్టీ అని పేర్కొన్నారు. కొండా తన వ్యక్తిగత ఎజెండా కోసం బిజెపి లో చేరుతున్నాడు..మతోన్మాద రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రగిలిస్తూ రాజకీయ ప్రయోజనం పొందుతున్న బిజెపి లో చేరడం ద్వారా కొండా తనలో ఉన్న ఫ్యూడల్ లక్షణాలను బయట పెట్టుకున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ ను చప్పడం ఎవరి తరం కాదని, 2023 లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు. కాంగ్రెస్ వ్యక్తుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విలువ ఇస్తుందని. బలంగా ఉంది కనుకనే కాంగ్రెస్ సిద్ధాంతాలు నచ్చి అనేకమంది కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు. నిన్నటి దాకా కొండా విశ్వేశ్వర్ రెడ్డి తాను లౌకిక ప్రజాస్వామ్య వాది గా ఫోజు కొట్టాడు ఇవాళ్ళ ఆయన బిజెపి లో చేరి తన నిజస్వరూపాన్ని బయటపెట్టకున్నాడని దుయ్యబట్టారు. ఓట్ల కోసం విభజన రాజకీయాలతో దేశ ప్రజల మధ్య ఉద్రిక్తతలు సృష్టించడమే కాకుండా అప్రజాస్వామికంగా నియంతృత్వ ధోరణితో బిజెపి యేతర ప్రభుత్వాలను కూలుస్తున్న మోడీని మెచ్చుకోవడం అంటే కొండా విశ్వేశ్వర్ రెడ్డి లో దాగి ఉన్న నియంతృత్వ మనస్తత్వం బయటపడిందన్నారు. టి ఆర్ ఎస్ ను వీడి వచ్చిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ నుంచి పోటీ చేసే అవకాశం పార్టీ కల్పిస్తే తాను గెలవలేక కాంగ్రెస్ చచ్చిపోయింది అని కామెంట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తన రాజకీయ ప్రత్యర్థులపైకి సీబీఐ, ఈడి, ఐటిలను ప్రయోగిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలుస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ దేశ ప్రగతికి విఘాతం కలిగిస్తున్న ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాల వెలుగులో పనిచేసే బిజెపి రాజకీయాలు కొండాకు నచ్చాయంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజావ్యతిరేక భావజాలం ఉన్నవాడు కనుక కొండాకు బిజెపి సిద్ధాంతాలే నచ్చుతాయన్నారు.


## నిజాన్ని నిర్భయంగా చెప్పాలనుకుంటున్నారా..

అయితే వార్త మిర్రర్

డిజిటల్ తెలుగు పత్రిక మీకు అవకాశం కల్పిస్తోంది!

మీ ప్రాంత సమస్యలపై మీకు అవగాహన ఉందా?..., మీ ప్రాంత సమస్యలను, పాలకులు , ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురా దాల్చారా ??, అయితే ఇంకా ఎందుకు ఆలస్యం..వార్తా మిర్రర్ డిజిటల్ పత్రికలో విలేకరులు గా చేరండి... ప్రజా సమస్యల పరిష్కారానికి వారధులుగా మారండి.

8121529009
9949222450


# ఐపీఎస్ అధికారులా.. టీఆర్ఎస్ బానిసలా?

### ఎమ్మెల్యే దానం నాగేందర్ భూదందాలపై విచారణ జరపాలి

### ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధి డా. దాసోజు శ్రవణ్ డిమాండ్



హైదరాబాద్, వార్త మిర్రర్ : ప్రజా రక్షకులుగా ఉండాల్సిన ఐపీఎస్ అధికారులు టీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారిపోవడం న్యాయమా ? పోలీసు మాన్యువల్ ని పూర్తిగా కాలరాస్తున్న ఐపీఎస్ లు కిందస్థాయి అధికారులని కూడా బానిసలుగా మార్చేస్తున్నారని ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధి డా. దాసోజు శ్రవణ్ మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, డిజీపీ, కమిషనర్ సిఫార్స్ లేనిదే తెలంగాణలో ట్రాన్స్ ఫర్లు జరగడం లేదు. మెరిట్ ఆధారంగా ఒక్క ట్రాన్స్‌ఫర్ జరగడం లేదని, ఖైరతాబాద్ నియోజికవర్గంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ భూదందాలని నిలదీస్తే అక్కడి సిఐని బదిలీ చేయించారన్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లో 2540 గజాల భూమిని కొందరు కబ్జా చేయాలని ప్రతనిస్తుంటే వాళ్ళపై కేసులు పెట్టాలని ప్రయత్నించిన సిఐ నాగేశ్వర్ రావుని కేసులు పెట్టకూడని ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒత్తిడి చేసి ఆయన్ని రాత్రిరాత్రికే బదిలీ చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విధ్వంసం ఆపాలి. దానం కబ్జాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే,మంత్రుల సిఫార్సు అవసరం లేని బదిలీలు అపాయింట్మెంట్ ఉండేలా వ్యవస్థని పటిష్టం చేయాలన్నారు. డీజీపీ మహేందర్ రెడ్డి, సివి ఆనంద్ భయపడకుండా టీఆర్ఎస్ మాన్యుల్ కాకుండా పోలీసు మాన్యుల్ అమలు చేయాలన్నారు. "అధికార అహంకారంతో టీఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు పోలీసు వ్యవస్థని సర్వనాశనం చేశారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లో 2540 గజాల భూమిని కొందరు కబ్జా చేయాలని ప్రతనిస్తుంటే వాళ్ళపై కేసులు పెట్టాలని ప్రయత్నించిన సిఐ నాగేశ్వర్ రావుని కేసులు పెట్టకూడని ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒత్తిడి చేసి ఆయన్ని రాత్రిరాత్రికే బదిలీ చేయించారు. పని చేస్తున్న అధికారిని పని చేయనివ్వకుండా అడ్డుకోవడం ఏమిటి ? ఇంత దుర్మార్గం ఎందుకు ?" అని ప్రశ్నించారు. గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో దాసోజు మాట్లాడుతూ.. పోలీసు మాన్యువల్ ని పూర్తిగా కాలరాస్తున్న పరిస్థితి నెలకొంది. ఐపీఎస్ అధికారులు కూడా టీఆర్ఎస్ నాయకులకు కట్టుబానిసలుగా మారి కిందస్థాయి అధికారులని కూడా బానిసలుగా మార్చేసిన పరిస్థితి నెలకొంది. శాంతి భద్రతల సమస్యకు కారణం కింద స్థాయిలో పని చేసే అధికారులలో వున్న ఆత్మన్యూనత భావం '' అని దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు.

ఐపీఎస్ అధికారులకు టీఆర్ఎస్ నాయకులు తమ బ్యాంకు ఖాతాల నుండి జీతాలు ఇవ్వడం లేదు. ప్రజల కట్టిన పన్నుతో జీతాలు తీసుకుంటున్న ఐపీఎస్ అధికారులు ప్రజలకు సేవకులుగా ఉండాల్సిందిపోయి బానిసకొక బానిసగా అన్నట్టుగా టీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారిపోవడం న్యాయమా ? అని ప్రశ్నించారు. రిటైరైన తర్వాత ప్రభుత్వంలో సలదారులుగా చేరిపోవాలనే ఆలోచన అధికారులలో వుంది. చిన్న పాటి జీతం కోసం, బుగ్గకారు కోసం ప్రజల శాంతి భద్రతలతో ఆడుకోవడం ఎంత వరకు నైతికం ? అని నిలదీశారు.

ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు ప్రజాప్రతినిధులకు సలాం కొడ్తున్నారు. ఎమ్మెల్యే , మంత్రుల లెటర్ ఉంటేనే పోలీస్ ట్రాన్స్ ఫర్లు అవుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, డిజీపీ, కమిషనర్ సిఫార్స్ లేనిదే తెలంగాణలో ట్రాన్స్ ఫర్లు జరగడం లేదు. నేడు తెలంగాణలో మెరిట్ ఆధారంగా ఒక్క ట్రాన్స్ ఫర్ కూడా లేదు. ఎస్ఐ, సిఐలని బానిసలుగా తయారుచేసి ఎమ్మెల్యేల చెప్పు చేతెల్లోకి తీసుకునే ఒత్తిడికి గురి చేస్తున్నారు. స్వయంగా డీజీపి ఇచ్చిన ట్రాన్స్ ఫర్ ఆడర్లు కూడా వెనక్కి తీసుకునే పరిస్థితి." అని పేర్కొన్నారు. అక్రమ భూదందాలని అడ్డుకోవాలని చూసిన సిఐని బదిలీ చేస్తారు. అక్రమార్కులపై చర్యలు తీసుకునే పోలీసు అధికారులని ఇష్టా రాజ్యంగా బదిలీ చేస్తారు. పేపర్ తెరిస్తే ఇవే వార్తలు, ఖైరతాబాద్ నియోజికవర్గంలో ఎమ్మెల్యే దానం నాగేందర్ భూదందాలని నిలదీస్తే అక్కడి సిఐలని బదిలీ చేస్తున్న పరిస్థితి నెలకొంది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో 12 నెలల వ్యవధిలో శివ చంద్ర, నాగేశ్వర్ రావు అనే ఇద్దరు సిఐలని బదిలీ చేశారు. శివ చంద్ర రాడిషన్ పబ్ పై చర్యలు తీసుకుంటున్నాడ లోకల్ ఎమ్మెల్యేకి చెప్పి అతడ్ని బదిలీ చేయించారు. తర్వాత వచ్చిన నాగేశ్వర్ రావు సమర్ధవంతంగా పని చేస్తూ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 13లో 2540 గజాల భూమిని కొందరు కబ్జా చేయాలని ప్రతనిస్తుంటే వాళ్ళపై కేసులు పెట్టాలని ప్రయత్నించిన నాగేశ్వర్ రావుని కేసులు పెట్టకూడని ఎమ్మెల్యే దానం నాగేందర్ ఒత్తిడి చేసి ఆయన్ని రాత్రిరాత్రికే బదిలీ చేయించారు. పని చేస్తున్న పోలీసులని పని చేయనివ్వకుండా అడ్డుకోవడం ఏమిటి ? ఇంత దుర్మార్గం ఎందుకు ? ఎమ్మెల్యేలు దానం, మాగంటి గోపినాధ్ లు మా మనుషులే వుండాలని ఆధిపత్యం చూపించుకుంటూ ఈ రోజు మొత్తం వ్యవస్థనే సర్వనాశనం చేస్తున్న పరిస్థితి నెలకొంది.రాత్రికి రాత్రి పంజాగుట్ట ఏసీపీ నర్సింగ్ రావు ట్రాన్స్ఫర్ విత్ డ్రా చేయించాడు మాగంటి. ఈ దుర్మార్గాలపై విచారణ జరపాలి" అని దాసోజు డిమాండ్ చేశారు .ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విధ్వంసం ఆపాలి. మీరు కచ్చితంగా గద్దె దిగుతారు. రేపు మరో ప్రభుత్వం వస్తుంది. వాళ్ళు కూడా ఇలానే చేస్తే ఈ దుర్మార్గానికి అంతు వుండదు. ఎమ్మెల్యే,మంత్రుల సిఫార్సు అవసరం లేని బదిలీలు అపాయింట్మెంట్ ఉండేలా వ్యవస్థని పటిష్టం చేయాలి. డీజీపీ మహేందర్ రెడ్డి, సివి ఆనంద్ భయపడవద్దు. మీ పని మీరు చేయండి, పోలీసు మాన్యుల్ అమలు చేయండి. టీఆర్ఎస్ మాన్యుల్ కాదు. కిందస్థాయి అధికారుల ఆత్మస్థర్యాన్ని దెబ్బతీయకండి" అని కోరారు. భూదందా ఆరోపణలు వచ్చిన ఎమ్మెల్యే దానం నాగంధర్ ని పక్కన పెట్టుకొని ఫోటో దిగిన కేటీఆర్ ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారు. ఇంకా దోచుకోమని చెబుతున్నారా ? బంజారాహిల్స్ రోడ్ నెంబర్13లో 2540 గజాల భూమిని కబ్జా చేస్తున్న అంశంపై విచారణ జరిపి దానం నాగేందర్ కానీ మరొకరి గానీ దోషులు ఎవరున్నాసరే వారిపై చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు దాసోజు.

# నమ్మిన నాయకుని కోసం నిలబడుతా

## టిఆర్ఎస్ పార్టీ నుండి నన్ను దూరం చేయలేరు రాచకొండ గిరి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని చిన్నతనంలోనే పార్టీ మీద ప్రేమతో పార్టీ పై మక్కువతో కెసిఆర్ అంటే అభిమానంతో యువకులతో ప్రజలతో మమేకమై పార్టీ కోసం నిరంతరం కృషి చేశాడు. తెలంగాణ ఏర్పడ్డాక మునుగోడు అభివృద్ధికి నిలబడ్డ వ్యక్తికి అభిమానిగా ఉండి ఒడిదుడుకులు ఎన్ని ఎదురైన గెలుపే లక్ష్యంగా పెట్టి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడంకోసం తన లక్ష్యంగా పోరాడిన వ్యక్తి రాచకొండ గిరి. యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన గిరి తన రాజకీయ ప్రస్థానాన్ని 2009లో టిఆర్ఎస్ పార్టీలో చేరి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అభిమానిగా వెంటనే నడిచి 2014 ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం నిస్వార్ధంగా పనిచేసి తన వంతు పాత్ర పోషించి గెలుపే లక్ష్యంగా పనిచేసి అభిమానిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. పార్టీలో కూసుకుంట్ల చేతుల మీదగా యువజన విభాగం మండల అధ్యక్షుడిగా ఎన్నికై పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మునుగోడు నియోజకవర్గంలో తనకంటూ ఒక స్థానాన్ని పేరుని సంపాదించుకున్నాడు.2018లో జరిగిన ఎలక్షన్ లో రెండవసారి మునుగోడు నియోజకవర్గం నుండి పోటీ చేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం నియోజకవర్గ మొత్తం తనతో పాటు యువకులను, కార్యకర్తలను వెంట వేసుకొని ప్రతి గ్రామం ప్రతి పల్లె ప్రతి తండ గల్లీ గల్లీ తిరిగి గెలుపు కోసం ఎంతో కష్టపడ్డప్పటికీ దురదృష్టవశాత్తు అభ్యర్థి ఓడిపోవడం కొంత నిరాశకు గురి అయినప్పటికీ కలత చెందకుండా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ కూసుకుంట్లకు ప్రధాన అనుచరుడుగా ముద్ర వేసుకున్నాడు. కాలక్రమైన టిఆర్ఎస్ పార్టీలో మంచి నాయకుడిగా ఎదుగుతూ అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆలోచనలతో సర్పంచ్ ఎలక్షన్ రానే వచ్చాయి. ఎలాగైనా పార్టీ నుండి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహాయం తీసుకుని అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయంతో ఉన్న గిరికి పార్టీ ఇంచార్జ్ వద్దని ఆదేశాలు జారీ చేయడంతో పార్టీకి ఇంత సేవ చేస్తున్న నేను నాకు సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఇవ్వలేదని ఏమీ అర్థం కాక పార్టీ నుండి కాకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడి ఓడిపోయాడు. అయినా అతని స్థానం ప్రజల్లో నిలిచింది అని అనుకొని వదిలేశాడు. ఇది ఇలా ఉంటే మళ్లీ పార్టీలో కొనసాగుతూ తిరుగుతున్న సమయంలో గ్రామ శాఖ కమిటీలు జరుగుతున్నాయి. అధ్యక్షునిగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని పార్టీ ఇంచార్జ్ కూసుకుంట్లని అడుగగా పార్టీ నాయకులు గ్రామ కార్యకర్తలను అడగ్గా సరే సరే అని చెప్పి పోటీకి ఇద్దరు ముగ్గురు ముందుకు రావడంతో అతనికి ఇవ్వొద్దని కుట్ర చేసి వేరే వారిని అధ్యక్షునిగా కొనసాగించాలని నిర్ణహించారు.అలాగే జిల్లాలో యువజన విభాగం అధ్యక్ష పదవి విషయంలో ఇలాగే జరిగింది.ఇలాంటి తరుణంలో పార్టీలో తను ఎదుగుదలను చూసి కొంతమంది స్థానిక టిఆర్ఎస్ పార్టీ నేతలు తట్టుకోలేక తనపై దృష్ప్రచారం చేస్తూ కూసుకుంట్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని పార్టీ నుండి సస్పెండ్ చేయించారు. ఆయన చేసేది పార్టీ కోసం అనుకున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీని నమ్ముకుని గత కొద్ది నెలల నుండి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి సహకారంతో అతనికి దగ్గర అయి నియోజకవర్గ సమస్యలపై నేనున్నా అని చెప్పి ఆయన మాటకు కట్టుబడి ఆయన వెంట ప్రయాణం మొదలుపెట్టి మూడు నెలలు కానే కాలేదు నిరుపేదలకు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు అకాల మరణం చెందిన కుటుంబాలకు ప్రమాదవశాస్తూ గాయపడిన కుటుంబాలకు మరెన్నో సమస్యలతో తన వద్దకు వచ్చే వారికి ప్రతి ఒక్కరికి కంచర్ల కృష్ణారెడ్డి సహాయ సహకారంతో పేదవారి బతుకులలో వెలుగులు నింపుతూ తన రాజకీయం చనిపోలేదు బ్రతికే ఉందని ప్రజల్లో నమ్ముకున్న నాయకులకు దగ్గర ముద్ర వేసుకున్నాడు. కంచర్ల కృష్ణారెడ్డి రూపంలో రావడం తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై తన వెంట నడుస్తూ మునుగోడు నియోజకవర్గంలో పేదవారికి ఏ ఆపద వచ్చినా వారికి అండగా ఉంటు కంచర్ల అడుగుజాడలలో నడుస్తూ మంచి పేరు సంపాదించుకున్నాడు గిరి త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ జెండా ఎగరవేసి మరోసారి చాటి చూపిస్తామన్నారు. అప్పటివరకు టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషితో ఉంటామన్నాడు



## అమరుడు కొప్పు రాములుకి అశ్రునివాలి..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్,గ్రామ శాఖ కార్యదర్శి, మత్స్యకారుల సంఘం సొసైటీ చైర్మన్ సీపీఐ పార్టీ స్థాపించిన నుండి నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ కొప్పు రాములు గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో గురువారం రాత్రి మరణించడం తో వారి పార్థివ దేహానికి పులా మాల వేసి నివాళీలు కార్యక్రమలో ప్రముఖులు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్,మునుగోడు సీపీఐ నాయకులు నెల్లికంటి సత్యం, మాజీ జెడ్పిటిసి బొల్లా శివ శంకర్ విచ్చేసి మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను పార్టీకి తాను చేసిన సేవలను కొనియాడారు.




## ఎలక్ట్రిక్ వాహనాలు: హీరో మోటోకు భారీ ఊరట

ముంబై: దేశంలోని అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్‌కు భారీ ఊరట లభించింది. హీరో ట్రేడ్ మార్క్ వివాదంపై విజయం సాధించింది. తన ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించడానికి 'హీరో' ట్రేడ్‌మార్క్‌ను ఉపయోగించుకోవచ్చని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. ఈ కేసు తుది పరిశీలన చేసిన తర్వాత ట్రైబ్యునల్ తన నిర్ణయాన్ని ప్రకటించిందని హీరో మోటోకార్ప్ పేర్కొంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో ఎలక్ట్రిక్ వాదనలను ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. ఈమేరకు హీరో గురువారం నాటి రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా సమాచారమిచ్చింది. ట్రేడ్ మార్క్ వినియోగానికి సంబంధించి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా, రిటైర్డ్ న్యాయమూర్తులు ఇందు మల్హోత్రా, ఇందర్మీత్ కౌర్ నేతృత్వంలోని ట్రైబ్యునల్ అనుకూలంగా తీర్పునిచ్చిందని హీరో మోటో తెలిపింది. ఎలక్ట్రిక్ వాహనాలు, ఏథెర్ ఎనర్జీ వ్యాపారంపై హీరో మోటో కార్ప్ 400 కోట్ల పెట్టుబడులు, గత 10 ఏళ్లలో హీరో బ్రాండ్ గుడ్ విల్, రిపుటేషన్ బిల్డింగ్‌పై దాదాపు రూ. 7వేల కోట్ల వెచ్చించిన విషయాన్ని ఆర్బిట్రేషన్ ట్రిబ్యునల్ ఉద్ఘాటించిందని కంపెనీ పేర్కొంది. అయితే హీరో ఎలక్ట్రిక్ ప్రమోషన్ కోసం నవీన్ ముంజాల్ గ్రూప్ రూ.65 కోట్లు పెట్టుబడి పెట్టిందట. 'హీరో' బ్రాండ్‌పై తమకే ప్రత్యేక యాజమాన్య హక్కులు ఉన్నాయని పేర్కొంటూ హీరో మోటోకార్ప్ ఛైర్మన్ పవన్ ముంజాల్‌తో న్యాయ పోరాటం చేస్తున్నారు నవీన్ ముంజాల్. ఈ క్రమంలోనే హీరో బ్రాండ్ నేమ్‌తో హీరో మోటో కార్ప్ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలను వ్యతిరేకిస్తూ హీరో ఎలక్ట్రిక్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. నవీన్ ముంజాల్ నేతృత్వంలోని హీరో ఎలక్ట్రిక్ దాఖలు చేసిన పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం తాజా తీర్పునిచ్చింది. కాగా జూలైలో ఎలక్ట్రిక్ వాహనాలను ఆవిష్కరించాలనుకు్న హీరో మోటో కార్ప్ ఈ సంవత్సరం పండుగ సీజన్‌కు దీన్ని వాయిదా వేసింది.

## నెల వ్యవధిలోనే మరో షాకిచ్చిన ఐసీఐసీఐ




ముంబై: ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఐసీఐసీఐ తన వినియోగదారులకు మరోసారి భారీ షాకిచ్చింది. తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేట్ (ఎంసీఎల్ఆర్)ను 20 బీపీఎస్ పాయింట్లు పెంచింది. పెంచిన రేట్లు నేటి( జూలై 1, 2022) నుంచే అమల్లోకి వచ్చాయి. రుణాలపై వడ్డీ రేట్ల తాజా సవరణతో మూడు నెలల లోపు రుణాలపై వడ్డీరేటు 7.55 శాతం, ఆరు నెలల 7.70 శాతం, వార్షిక రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు 7.75 శాతంగా ఉంది. అన్ని కాల వ్యవధి రుణాలపై ఈ పెంపు వర్తిస్తుంది. గత నెలలోనే (జూన్ 1) రుణాలపై వడ్డీరేటును 30 బీపీఎస్ పాయింట్లు పెంచిన సంగతి తెలిసిందే.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038